


DD9 వార్త
తెలుగు దినపత్రిక

## జేఎన్‌టీయూలో ప్రమోషన్లు
# అందని ద్రాక్షేనా

**హైదరాబాద్ :** జేఎన్‌టీయూలో పనిచేస్తున్న ఆచార్యులకు పదోన్నతులు అందని ద్రాక్షగా మారింది. నాలుగేళ్ల క్రితం సుమారు 54మం ది అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు పదోన్నతులకు అర్హతలు కలిగి ఉన్నప్పటికీ, వర్సిటీ యాజమాన్యం కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్(సీఏఎస్) కింద ఇంటర్వ్యూలు నిర్వహిం చడంలో తీవ్ర జాప్యం చేసింది. తాజాగా గత డిసెంబరు 16నుంచి 18వరకు ఇంటర్వ్యూల ప్రక్రియను ముగించిన ఉన్నతాధికారులు, నెలరోజులు అవుతున్నప్పటికీ ప్రమోషన్ల ప్రక్రియను పూర్తి చేయడంలో విఫలమ య్యారు. కనీసం ఈ నెలలో అయినా ప్రమోషన్ లెటర్లు అందుతాయో, లేదోనని చేస్తున్నారు. ఉన్నతాధికారుల మోకాలడ్డు కిందిస్థాయి ఉద్యోగులు, ఆచార్యుల సంక్షేమా న్ని కాంక్షించాల్సిన ఉన్నతాధికారులే వారికి ప్రమోషన్లు రాకుండా అడ్డుకుంటున్నారా అంటే. కొంతమంది ఆచార్యులు, ఉద్యోగుల నుంచి అవుననే జవాబే వస్తోంది. కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ కింద ఇంటర్వ్యూలకు హాజరైన వారి వివరాలతో ఫైల్ ను పాలక మండలి ముందుంచితే ఎప్పుడో క్లియరెన్స్ వచ్చేదని వారంటున్నారు.

www.dd9vaartha.com | సంపుటి : 01 సంచిక : 151 | ఆదివారం, 18, 2026 , | పేజీలు - 06 | వెల : 3/-

# తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

- బెంగాల్ అభివృద్ధికి మమత ప్రధాన అడ్డంకి
- చొరబాటుదారులకు తృణమూల్ అండతో నష్టం
- అవినీతి కారణంగా ప్రజలకు చేరని పథకాలు
- బీహార్ తరవాత ఇప్పుడు బెంగాల్ వంతు
- మాల్దా సభలో తృణమూల్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ




**కోల్‌కతా,జనవరి 17 :** బెంగాల్ ప్రజల పట్ల ఏమాత్రం కనికరం లేని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభు త్వాన్ని సాగనంపే సమయం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి చొరబాట్లకు తృణమూల్ అండగా నిలవడం పెద్ద సమస్యగా మారిందన్నారు. బీజేపీ అభివృద్ధి మోడల్‌ను జెన్‌జీ తరం విశ్వసిస్తోందని.. ఈసారి బెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ బీజేపీకి పట్టం కడతారనే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. బృహన్ ముంబై ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం అనంతరం తొలిసారి పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. ఈ ఏడాది మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికలకు
# బిజెపి సన్నద్ధం

- సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాం
- మున్సిపల్ పోరులోనూ బిజెపి హవా చాటుతాం
- రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా



**హైదరాబాద్,జనవరి 17 :** రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు 5 వేల సర్పంచ్ స్థానాలకు పోటీ చేశామని.. గతంలో కంటే బీజేపీ సర్పంచ్‌ల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ మిగతా2లో...




## పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు
# సిఎం చంద్రబాబు

- నేడు బయలుదేరనున్న ప్రత్యేక బృందం

**అమరావతి,జనవరి 17:** ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడులు ఆకర్షించ డమే లక్ష్యంగా.. ఇప్పటికే పలు మార్లు విదేశీ పర్యటనలకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఆదివారం దావోస్ పర్యటనకు బయల్దేరను న్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పర్యటనలో ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో తొలి రెండు రోజుల పాటు మిగతా2లో...

## పాలమూరు బిడ్డల శ్రమతోనే
# ప్రాజెక్టులు



● పాలమూరు అన్యాయం చేసిన కెసిఆర్ ● బిఆర్ఎస్ పాలనలో ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం ● పదేళ్లపాటు ప్రాజెక్టులు కట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం ● రూ.1,284 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ● జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన ● జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పిన సిఎం రేవంత్

**మహబూబ్‌నగర్,జనవరి 17 :** దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా.. వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ దాగి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారి చెమట అందులో ఉంటుందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం ఈ జిల్లాలోని గట్టు మండలం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పదేళ్లపాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది. కేసీఆర్ పదేళ్లపాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్ట కూడా తీసుకురాలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ, ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఉద్దండాపూర్ జలాశయం భూ నిర్వాసితులకు నిధులు చెల్లించలేదు. సంగంబండ వద్ద బండ పగుల గొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. మిగతా2లో...

## పునర్విభజన పేరుతో
# జిల్లాల రద్దు

● ప్రభుత్వ ప్రయత్నాలను తిప్పి కొట్టాలి ● పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపు



**హైదరాబాద్,జనవరి 17:** ప్రజలకు పరిపాలన ఫలాలు అందకుండా జిల్లాల పునర్విభజన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లాల రద్దుపై చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ముఖ్య నేతలతో ఆయన మాట్లాడారు. పాలమూరు, నల్గొండ జిల్లాలకు సంబంధించిన పాలమూరు రంగారెడ్డి




# మున్సిపాలిటీల రిజర్వేషన్లు ఖరారు

● రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ● ఎన్నికల సంఘానికి అందనున్న రిజర్వేషన్ల జాబితా

**హైదరాబాద్,జనవరి 17:** తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల పక్రియలో కీలక ముందడుగు పడింది. 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. శనివారం సాయంత్రానికి మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్ల పక్రియ పూర్తి కానుంది. రాత్రికి లేదాఆదివారం ఉదయానికి రాష్ట్ర ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల జాబితా అందజేసే అవకాశం ఉంది. ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ఎస్ఈసీ సిద్ధంగా ఉంది.

## లక్కీడ్రాల పేరుతో
# మోసాలు

- అలాంటి వారిని బొక్కలో తోస్తాం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- నగరపోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరిక


2లో

## నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో
# సిఎం పర్యటన

● సిపిఐ శతవార్షికోత్సవ సభలో పాల్గొననున్న రేవంత్ ● జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం ● మేడారంలో ఆలయం ప్రారంభించనున్న సిఎం

● అక్కడే కేబినేట్ భేటీకి ఏర్పాట్లు పూర్తి


2లో

# తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

ప్రథమార్థంలో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. రాష్ట్రంలో అవినీతి కారణంగా కేంద్ర పథకాల ప్రయోజనాలు.. పేద ప్రజలకు చేరడం లేదని ప్రధాని ఆరోపించారు. బెంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళ్లు, ఉచిత రేషన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలన్నదే తన కోరిక అని అన్నారు. పేద ప్రజల కోసం పంపిన సొమ్ములను టీఎంసీ నేతలు లూటీ చేస్తున్నారన్నారు. 'టీఎంసీ ప్రభుత్వం నాకు, బెంగాల్ ప్రజలకు శత్రువుగా మారుతోంది' అని తీవ్రంగా ఆక్షేపించారు మోదీ. బెంగాల్ విజన్‌తోనే 2047 నాటికి అభివృద్ధి భారత్ విజన్ సాకారమవుతుందని ప్రధాని అన్నారు. ఒడిశా, త్రిపుర, అస్సాం, బిహార్‌లో బీజేపీ వరుస విజయాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు బెంగాల్‌లో సుపరిపాలనకు సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ఇటీవల చారిత్రక విజయం సాధించిందని, ముఖ్యంగా ముంబై పురపోరు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిందని గుర్తుచేశారు. 'ఈసారి బెంగాల్లో మార్పు అవసరముందని నేను చెబుతాను.. బీజేపీ సర్కార్ కావాలి' అని మీరు చెప్పండి.. అంటూ సభికులను మోదీ ఉత్సాహపరిచారు. కేంద్ర పథకాలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడంపై విమర్శలు గుప్పిస్తూ.. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అడ్డుకున్న ఏకైక రాష్ట్రం బెంగాల్ అని, పేద ప్రజలకు ఎలాంటి పథకాలు అందనీయడం లేదని మోదీ చెప్పారు. ఇలాంటి క్రూర ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పే సమయం వచ్చిందన్నారు. మాల్దాలో ఫ్యాక్టరీలు లేకపోవడంతో మాల్దా, ముర్షిదాబాద్ ప్రజలు ఉద్యోగాల కోసం వలసలు వెళున్నారని, మామిడి రైతులు ప్రభుత్వ విధానాలు, వరదల సమయంలో చూపిస్తున్న నిర్లక్ష్యంతో ఎంతో నష్టపోతున్నారని అన్నారు. గంగా, ఫులాహార్ నదీ తీర కోత కారణంగా వేలాది మంది ఇళ్లు కోల్పోయారని, రక్షణ గోడ కోరుతూ ప్రజలు చేస్తున్న ఆర్తనాదాలను టీఎంసీ సర్కార్ ఖాతారు చేయడం లేదని విమర్శించారు. కేంద్రం పంపిన వరద సహాయక నిధులు లబ్ధిదారులకు చేరలేదని కాగ్ నివేదకలు కూడా చెబుతున్నాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ అనుచిత విధానాలకు స్వస్తి చెప్పి, వరదల నివారణకు సమగ్ర పరిష్కారం కల్పిస్తామని, మామిడి సాగు చేసే మాల్దా రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పించి ఆర్థికంగా బలపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం విఫలమైందని, బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చే భాజపా ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. బిహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక బెంగాల్‌కు సమయం ఆసన్నమైందన్నారు. బెంగాల్‌కు అసలైన సవాల్ చొరబాట్లేనని, వీటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బెంగాల్‌కు అతిపెద్ద సవాల్ చొరబాట్లేనని.. వీటి కారణంగానే మాల్దా, ముర్షిదాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చొరబాట్ల ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల జనాభా వర్గీకరణలోనూ మార్పు వచ్చిందని, వీటిని అరికట్టడానికి తృణమూల్ కాంగ్రెస్ ఎటువంటి చర్యలు చేపట్టలేదని దుయ్యబట్టారు. రాష్ట్రానికి వరద సహాయ నిధులను 40 సార్లు అందించామని, అయినా అవి అసలైన లబ్దిదారులకు చేరలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేంద్రం నిధులను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం కొల్లగొడుతోందని.. ఆ పార్టీ అవినీతి, హింస, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే పార్టీ అని అన్నారు. టీఎంసీ అధికారం కోల్పోయి.. భాజపా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తూర్పు భారత్ దశాబ్దాలుగా వెనకబడి ఉందన్నారు.

# పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

గతంలో పాలమూరు జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. భాజపా ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే.. పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? పదేళ్లలో రూ.1.80లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారు.. అది మూడేళ్లకే కుప్పకూలింది. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత నాది. ఇవాళ రాష్ట్రంలో 3.50 కోట్ల మంది పేదలకు రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తున్నాం. గతంలో పదేళ్ల పాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈ సారి ప్రజలు తరిమి కొడతారని సీఎం అన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని, తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే ఇప్పటికీ జీవనాధారం అయ్యాయన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదదని, భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పేదలకు పంచేందుకు ప్రభుత్వం వద్ద భూమి లేదని, ఇప్పుడు చేయగలిగింది మంచి విద్య అందించటమేనన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని సూచించారు. 25 ఏళ్లు కష్టపడి చదివితే.. 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు దగ్గరపడుతున్న ఘడియలు

## భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులకు ప్లాన్

**వరంగల్,జనవరి 17:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద మహోత్సవం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు శరవేగంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇంటిల్లిపాది తరలివెల్లి మొక్కులు చెల్లించడం ఆనవాయితీ. రెండేళ్లకోసారి జరిగే ఈ జాతర సమీపిస్తున్న వేళ ఇప్పటికే చాలా మంది భక్తు లు మేడారం బాట పడుతున్నారు. ఈనెల 28, 29, 30, 31 తేదీల్లో మహాజాతర జరగనుండగా భక్తులను తరలించేందుకు ఆర్టీసీ అధికారులు సమాయత్తం అవు తున్నారు. జాతర జరిగే మూడు రోజుల ముందు నుంచే ప్రత్యేకంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేసేం దుకు ప్రణాళికలు రూపొందించారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో నుంచి వివిధ ప్రాంతాల మీదుగా మేడారా నికి



భక్తులతను సురక్షితంగా తరలించేందుకు భూపా లపల్లి ఆర్టీసీ డిపో అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ నెల 25 నుంచి మొదలై జాతర మొదలు ఫిబ్రవరి 1 వరకు ప్రత్యేక బస్సులను నడిపించనున్నారు. 8 రోజుల పాటు భక్తులను తరలించేందుకు ప్రత్యేకంగా 340 బస్సులను సిద్ధం చేశారు. రోజుకు సుమారు 50 ట్రిప్పులను నడిపించనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఇందుకు నాలుగు టికెట్ కౌంటర్లను ఏర్పా టు చేస్తున్నారు. సకాలంలో ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయడంలో గతంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపించాయి. ఫలితంగా ప్రైవేటు వాహనాల్లోనే భక్తులు తరలివెళ్లడంతో అతి తక్కువ మంది ఆర్టీసీ సేవలను వినియో గించుకోవాల్సిన పరిస్థితి ఎదురైందనే ఆరోప ణలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం మహిళల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథ కంలో భాగంగా ఈ జాతరలో ఆర్టీసీలో ఉచిత ప్రయాణాలను కల్పించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న తరహాలోనే సూపర్ లగ్జరీ బస్సులు మినహా ఎక్స్‌ప్రెస్, ఆర్డీనరీల్లో మేడారానికి తరలివెళ్లే భక్తులకు ఉచిత ప్రయాణ సదుపాయం ఉంటుందని అధికారులు వెల్లడించారు.

# లక్కీడ్రాల పేరుతో మోసాలు

**హైదరాబాద్,జనవరి 17:** సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. కార్లు, బైకులు, ఫ్లాట్లు, డీజేలు ఇస్తామంటూ ఆకర్షణీయ ప్రకటనలతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా లక్కీ డ్రాల పేరుతో భారీగా మోసాలు జరుగుతున్నాయని గుర్తించామని అన్నారు. 'కేవలం రూ.99తో కారు గెలుచుకోండి. లక్కీ డ్రాలో బైక్, ఫ్లాట్, ఖరీదైన బహుమతులు' అంటూ ప్రచారం చేస్తూ ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ స్కామ్‌లలో ముఖ్యంగా యువత, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో కొంతమంది ఇన్‌ఫ్లూయెన్సర్లు కొత్త వేషాల్లో లక్కీ డ్రా స్కామ్‌లకు తెరలేపారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల మాదిరిగానే వీటి ద్వారా కూడా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, చివరికి ఎలాంటి బహుమతులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పుకొచ్చారు.ఈ విషయంలో సీపీ సజ్జనార్ కఠినంగా స్పందించారు. సెలబ్రిటీలు, సోషల్ మీడియా స్టార్లయినా సరే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. లక్కీ డ్రాల పేరుతో మోసాలకు పాల్పడే వారిపై ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్(బ్యానింగ్) యాక్ట్1978 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అవసరమైతే ఐటీ యాక్ట్, చీటింగ్ కేసులు, క్రిమినల్ చట్టం కింద సెక్షన్లు విధించే అవకాశం ఉందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజలు లక్కీ డ్రాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయ ప్రకటనలను నమ్మకండని.. ముందుగా డబ్బులు అడిగే లక్కీ డ్రాలు మోసమేనని, కార్లు, బైకులు, ఎ÷-లాట్లు ఇస్తామంటూ చేసే ఆఫర్లను నిర్ధారించుకోకుండా నమ్మొద్దని సూచించారు. అనుమానాస్పద ఖాతాలు, పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. లక్కీ డ్రా స్కామ్‌లకు గురైన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సైబర్ క్రైమ్ విభాగంలో అధికారిక హెల్ప్‌లైన్స్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల దందా బంద్ కావడంతో లక్కీ డ్రా అంటూ కొత్త వేషాలతో వీళ్లు దర్శనమిస్తున్నారని తెలిపారు. ఈ తరహా మోసాలకు పాల్పడే సెలబ్రిటీలైనా, సోషల్‌మీడియా స్టార్లయినా సరే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సజ్జనార్ హెచ్చరించారు.

# ఏప్రిల్ కోటా సేవల విడుదలకు రంగం సిద్ధం

## - 19న విడుదల చేయనున్న టిటిడి

**తిరుమల,జనవరి 17:** భక్తుల సౌకర్యార్థం 2026 ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవలు సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన టికెట్లను ఈ నెల 19న ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఎలక్ట్రానిక్ లక్కీడిప్ రిజిస్ట్రేషన్ కోసం ఈ నెల 21న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ-టికెట్లు పొందిన వారు జనవరి 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే.. టికెట్లు మంజూరవుతాయి. 22న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా, సాలకట్ల తెప్పోత్సవాలు, సాలకట్ల వసంతోత్సవాల టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు. ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 24న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు.. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అదె గదుల బుకింగ్ కోటాను విడుదల చేస్తారు. మార్చి నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను ఈనెల 27న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. భక్తులు వెబ్‌సైట్‌లో మాత్రమే టికెట్లు బుక్

# పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు సిఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు 20కు పైగా దేశాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలతో భేటీ అయి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి అవకాశాలపై చర్చించనున్నారు. ఇక, 4 రోజుల పర్యటనలో మొత్తం 36 కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. ఐబీఎం , గూగుల్ క్లౌడ్, ఏపీ మోలర్ మెర్స్క్ వంటి ప్రముఖ సంస్థల సీఈవోలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. అలాగే స్విట్జర్లాండ్, యూఏఈతో పాటు పలు దేశాల ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో ఐటీ, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం అంతర్జాతీయ వేదికపై వివరించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ఈ పర్యటన జరగనుందని అధికారులు తెలిపారు. దావోస్ పర్యటన పూర్తయ్యాక ఈ నెల 23న సీఎం చంద్రబాబు అమరావతికి తిరిగి రానున్నారని వెల్లడించారు.

# పునర్విభజన పేరుతో జిల్లాల రద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనుల్లో జరుగుతున్న ఆలస్యం, కృష్ణా జలాల వాటా వంటి కీలక అంశాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. పాలమూరు జిల్లాలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్కడి ప్రజలకు ప్రభుత్వం యొక్క సేవలు, అభివృద్ధి అందాల్సిన అవసరాలను వివరించాలన్నారు. కేసీఆర్ పరిపాలన, వికేంద్రీకరణ అనే దృక్పథంతో పాలమూరును అనేక జిల్లాలుగా మార్చిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. పాలమూరు జిల్లా బిడ్డను అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ఆ ఉమ్మడి జిల్లాపై కుట్రతో జిల్లాలను రద్దు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ రెండు అంశాలపై ఎక్కడికక్కడ ప్రజలను సమీకరించే విధంగా చైతన్యపరిచేలా వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోవైపు రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రతి మున్సిపాలిటీ వారీగా ప్రత్యేక కార్యాచరణతో, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమష్టిగా ముందుకు పోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న ఏకైక కార్పొరేషన్ అయిన మహబూబ్‌నగర్ పట్టణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని వెల్లడించారు. దీంతోపాటు 20 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న హామీల అమలు వైఫల్యాన్ని, మోసాన్ని ఎండగట్టాలని సూచించారు. ఒకప్పుడు తీవ్రంగా వెనుకబడిన నల్లగొండ జిల్లాను బీఆర్ఎస్ హయాంలో ఏ విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రస్తుతం ఇద్దరు మంత్రులు ఉన్న నల్లగొండ జిల్లాకు ప్రత్యేకంగా చేసిందేమీ లేదని విమర్శించారు. నల్లగొండ పట్టణాన్ని అభివృద్ధి చేసిన తీరును పట్టణ ప్రజలకు వివరించాలన్నారు. గతంలో టీయూఎఫ్ఐడీసీ , పురపాలక శాఖ ద్వారా గతంలో అనేక వందల కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించాలన్నారు. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలో మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారని, అదే స్ఫూర్తిని మున్సిపల్ ఎన్నికల్లో కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్ రెడ్డి , పలువురు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల రిజర్వేషన్లు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. 10 కార్పొరేషన్లలో ఎస్సీ-1, ఎస్టీ-1, బీసీ-3(ఒకటి మహిళ)లకు కేటాయించారు. జనరల్ కేటగిరీలో ఐదు స్థానాలకు గానూ ఏకంగా నాలుగు స్థానాలను మహిళలకు కేటాయించారు. 121 మున్సిపాలిటీల్లో ఎస్సీ-17, ఎస్టీ-5, బీసీ-38, జనరల్-61 కేటాయించడం జరిగింది.కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు... ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ - ఎస్టీ (జనరల్),రామగుండం కార్పొరేషన్- ఎస్సీ (జనరల్),మహబూబ్‌నగర్ కార్పొరేషన్- బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్- బీసీ (జనరల్), కరీంనగర్ కార్పొరేషన్ - బీసీ (జనరల్), ఖమ్మం కార్పొరేషన్- మహిళ (జనరల్), నిజామాబాద్ కార్పొరేషన్- మహిళ (జనరల్), వరంగల్ కార్పొరేషన్- జనరల్, జీహెచ్ఎంసీ - మహిళ (జనరల్) నల్లగొండ కార్పొరేషన్- మహిళ (జనరల్) కు కేటాయించారు.

# నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సిఎం పర్యటన

**వరంగల్,జనవరి 17:** ఖమ్మం వరంగల్ జిల్లాల్లో సిఎం రేవంత్ రెడ్డి నేడు పర్యటించనున్నారు. ఖమ్మంలో సిపిఐ వందో వార్షికోత్సవంలో పాల్గొననున్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతారు. మద్దులపల్లిలో జెఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపనతో పాటు, నర్సింగ్ కాలేజీని ప్రారంభిస్తారు. వ్యవసాయ మార్కెట్ ప్రారంభంతో పాటు మున్నేరు లింక్ కెనాల్ ప్రారంభిస్తారు. కూసుమంచిలో వందపడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తారు. ఇకపోతే వరంగల్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. మేడారంలో అమ్మవారి గద్దెలను ప్రారంభిస్తారు. అనంతరం మేడారంలో కేబినేట్ భేటీ ఉంటుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రులంతా అక్కడికి చేరుకుంటారు. మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇప్పటికే పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేబినేట్‌లో పలు కీలక అంశాలు చర్చించనున్నారు. అలాగే మున్సిపల్ ఎన్నికలపైనా చర్చిస్తారని సమాచారం. ఇకపోతే మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సీతక్క వివరించారు.

# మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

బలోపేతమైందని.. ఇందుకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలో ముక్కలవు తుందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ బీజేపీ చీఫ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లడం, సభలు నిర్వహించడం తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం కమిషన్‌గా మారిపోయిందని, పారిశ్రామికవేత్తలను బెదిరిస్తుందని ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పెద్దఎత్తున నిధులు అందిస్తోందని.. వాటితోనే అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాజెక్టులకు, విద్యాలయాలకు భూమి కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏమీ చేయలేదని రాంచందర్ రావు విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేంద్ర నిధులతోనే చేయవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర పథకాలపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని.. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల త్రివేండ్రం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేశామని.. కేరళలో కార్యకర్తలపై దాడులు జరిగినా పట్టువదలకుండా పనిచేశామని, ముంబై కార్పొరేషన్‌లోనూ గెలిచామని గుర్తుచేశారు. బీఎంసీ ఎన్నికల్లో 29 మున్సిపాలిటీల్లో 25 స్థానాల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలన్నారు రాంచందర్ రావు. ప్రజల సేవకు కమిట్మెంట్‌తో పనిచేస్తామని, ప్రజలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

# రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**బజార్ హత్నూర్, జనవరి, 17(డిడి9వార్త న్యూస్):-**
జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో బాగంగా శనివారం రోజు బజార్హత్నూర్ మండలంలోని చందు నాయక్ తండా లో రోడ్డు భద్రత పై గ్రామస్తులకు ఆటో డ్రైవర్లకుఅవగాహనకార్యక్రమంనిర్వహిశీచారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు రహదారి భద్రత ప్రాముఖ్యతపై మాట్లాడుతూ ట్రాపిక్ నిబంధనలుపాటించడం, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదనితెలిపారు.మైనర్లువాహనాలునడపరాదనిఅలానడపడంవల్లతల్లితండ్రులకు శిక్ష పడుతుందని అని తెలిపారు.ఆటోలో నిర్ణయించిన పరిమితికి మించిప్రయాణికులను అనుమతించకూడదన్నారు.ఇలాఎక్కువమంది ప్రయాణికులను తీసుకెళ్లడం వల్లవాహనంసమతుల్యత కోల్పోయి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనివివరించారు.డ్రైవింగ్చేస్తున్నప్పుడు



డ్రైవర్వద్దముఖ్యమైన పత్రాలు ఉండాలి -డ్రైవింగ్ లైసెన్స్, వాహనం యొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, బీమా సర్టిఫికెట్లు తదితరాలుండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంవిఐ అల్లే



శ్రీనివాస్, ఏఎంవిఐ ఎం. శ్వేత, సర్పంచ్ ఎస్ కే రాజాక్, బీమాఇన్సూరెన్స్ అడ్వైసర్ భీమ్రావ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ బడిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోండి.


**బజార్ హత్నూర్, జనవరి, 17(డిడి9వార్త ):-**
తెలంగాణ ఆదర్శ బడిలో ప్రవేశంకోసంప్రభుత్వంప్రకటనజారీ చేసింది.జనవరి28వతేదీనుంచి వచ్చే నెల 28వతేదీవరకుదరఖాస్తులనుస్వీకరిస్తారు.దరఖాస్తుకుప్రవేశరుసుముఓసిలకు రూపాయలు 200లు,బిసి,ఎస్సి, ఎస్టీ, ఈ డబ్ల్యూ ఎస్, పి డబ్ల్యూ డి అభ్యర్థులు లకు రూపాయలు 125 లుఉంటుందనిపేర్కొన్నారు.ఈదరఖాస్తులను ను సంప్రదించవచ్చు.వచ్చే ఏప్రిల్ 19వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది.

# నిజామాబాద్‌లో ఉచిత రెసిడెన్షియల్ ఫౌండేషన్ కోర్సు

**కామారెడ్డి, జనవరి 17(డిడి9 వార్త) :**
తెలంగాణ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో 2025--26 విద్యా సంవత్సరానికి బ్యాంకింగ్, ఆర్ఆర్బీ, ఎస్సెస్సీతో పాటు వివిధ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఐదు నెలల ఉచిత రెసిడెన్షియల్ ఫౌండేషన్ కోర్సును నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కోర్సును నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ బ్రాంచీల్లో 2026 ఫిబ్రవరి 20 నుండి జూలై 19 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణకు మొత్తం 100 మంది అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, బీసీ--ఈ, పీడబ్ల్యూడీ మరియు జనరల్ వర్గాలకు చెందిన యువతీ,యువకులు అర్హులని, ఏదైనా డిగ్రీ లేదా ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలని వెల్లడించారు. అయితే గతంలో తెలంగాణ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు నెలల రెగ్యులర్ ఫౌండేషన్ కోర్సు లేదా సివిల్ సర్వీసెస్ కోచింగ్ పొందిన వారు ఈ కోర్సుకు అర్హులు కాదని స్పష్టం చేశారు.ఈ కోర్సుకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా స్వీకరిస్తామని, జనవరి 9 నుండి జనవరి 30, 2026 వరకు అభ్యర్థులుదరఖాస్తుల పరిశీలన అనంతరం అభ్యర్థుల ఎంపిక కోసం ఫిబ్రవరి 8, 2026న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ అధికారులు కోరారు.

# రక్తదానం చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- అన్ని దానాల కన్న రక్తదానం గొప్పది**





**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ: జనవరి 17 (డిడి9 వార్త న్యూస్)**
ఇచ్చొడ మండల కేంద్రంలోని స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాలలో కీ.శే. సురుకుంటి శ్రీధర్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా యువకులకు ఆదర్శంగా మొదటగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో రక్తదానాల శాతం తక్కువగా ఉంటుందని దానిని పెంచడానికే మొదటగా ముందుకు వచ్చి వారిలో అవగాహన కల్పించాడానికే రక్తదానం చేయడం జరిగిందన్నారు స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువతి యువకులకు అభినందించారు. కీ.శే. సురుకుంటి శ్రీధర్ రెడ్డి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న సంకల్పంతో ఇచ్చొడ మండల కేంద్రంలోనే మొట్ట మొదటగా వివేకానంద విద్యాసంస్థలను ఏర్పాటు చేశారన్నారు. ఆయన సేవలకు ఎందరో విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలకు చేరారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల క్యాస్పాండెంట్ నారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ నిఖిని వర్మ, అధ్యాపకుల బృందం, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు--ఓటములు సహజమే : సర్పంచ్ అరిగే ధర్మతేజ

**- చనిపోయిన స్నేహితుడి జ్ఞాపకార్థం టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం**



**బీర్కూర్, జనవరి 17(డిడి9 వార్త):**
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని, క్రికెట్ పోటీల్లో గెలుపు, ఓటములు సహజమేనని బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ అన్నారు. బీర్కూర్ గ్రామంలో గత పది రోజులుగా నిర్వహించిన అప్పిశెట్టి ప్రదీప్ పటేల్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరణించిన స్నేహితుడిని గుర్తు చేసుకుంటూ, ఆయన జ్ఞాపకార్థం యువకులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను ఆరోగ్యవంతంగా, క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్తాయని పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో విజేతగా నిలిచిన ఎస్.ఎస్. ట్రావెల్స్, బాన్సువాడ జట్టుకు సర్పంచ్ అరిగే ధర్మతేజ ట్రోఫీతో పాటు రూ.21,000 నగదు బహుమతిని అందజేశారు. అలాగే రన్నర్–అప్‌గా నిలిచిన బీర్కూర్ జట్టుకు గ్రామ ఉపసర్పంచ్ పరమేశ్ పంతులు ట్రోఫీతో పాటు రూ.11,000 నగదు బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పరమేశ్ పంతులు, ఎమ్మార్వో సవాయిసింగ్, ఎంపీడీవో శ్రీనిధి, ఎస్సై మహేందర్, టోర్నమెంట్ నిర్వాహకులు కుర్రి కృష్ణ, భవాని సింగ్, అవేష్, కొట్టం నాగు, తరుణ్, సంతోష్‌లతో పాటు యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడల్లో యువకుల నైపుణ్యం చూపించాలి

**- ప్రతీ గ్రామాల్లో క్రీడాకారులు ఘనత సాధించాలి**

**- గిరిజన గ్రామాల్లో యువకులు క్రీడలకు చూపిస్తున్న శ్రద్ధకు అభినందనలు**







**ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ :జనవరి 17 ( డిడి9 వార్త న్యూస్)**
భీంపూర్ మండలంలోని మర్కగూడ గ్రామంలో ప్రతీ ఏటా నిర్వహించే రాంజీ గొండ్ యూత్ కబడ్డీ టౌర్నమెంట్ 9వ సీజన్ ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే ను సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు విద్య సంస్థల సెలవుల దినాల్లో క్రీడలపై మొగ్గు చూపాలని, క్రీడలతో ఆరోగ్య బాగుంటుందని మానసిక అభివృద్ధి కూడా ఉంటుందన్నారు. ప్రతీ సంవత్సరం యువకుల ఆహ్వానం మేరకు ఈయొక్క కబడ్డీ టౌర్నమెంట్ కు రావడం జరుగుతుందని టాస్ వేసి మర్కగూడ మరియు రాయ్ కొర్లి జట్టులకు పోటీలు ప్రారంభించడం జరిగిందన్నారు. తెరాస ప్రభుత్వంలో యువకులు క్రీడల్లో రాణించాలని వారి కొరకు ప్రతీ గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కామారెడ్డి జిల్లా మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**- లాటరీ పద్ధతిలో ప్రక్రియ పూర్తి చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**







**కామారెడ్డి, జనవరి 17(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా పరిధిలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడ మున్సిపాలిటీల వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో లాటరీ పద్ధతిలో ఈ రిజర్వేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియను పూర్తి చేసినట్లు స్పష్టం చేశారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయబడినట్లు తెలిపారు. లాటరీ ద్వారా ఖరారైన రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, సంబంధిత మున్సిపల్ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్లో సీఎం కప్ క్రీడా పోటీలకు ఘనంగా శ్రీకారం

**- ఎంపీడీవో శ్రీనిధి, సర్పంచి అరిగే ధర్మతేజ ఆధ్వర్యంలో కాగడ ర్యాలీ**





**బాన్సువాడ,జనవరి 17(డిడి9 వార్త) :** బీర్కూర్ మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీడీవో శ్రీనిధి, సర్పంచి అరిగే ధర్మతేజ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం అంతటా కాగడలు పట్టుకుని ర్యాలీ నిర్వహించి క్రీడా పోటీలకు ఉత్సాహభరిత ఆరంభం పలికారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై అమృ, ఉప సర్పంచి పరమేశ్ పంతులు, పంచాయతీ కార్యదర్శి గంగారం, వార్డు సభ్యులు, ఏఎంసీ వైస్ చైర్మన్ యామ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మియపురం శశికాంత్, బస్వారాజ్ పటేల్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడలు యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని వక్తలు పేర్కొన్నారు. గ్రామీణ యువతకు క్రీడా వేదికలు కల్పించడమే సీఎం కప్ పోటీల లక్ష్యమని వారు తెలిపారు.

# బీర్కూర్ లయన్స్ క్లబ్ సేవా దృక్పథానికి మరో నిదర్శనం

**- పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ పొందే అభ్యర్థికి ఆర్థిక సహాయం**




**బాన్సువాడ, జనవరి 17 (డిడి9 వార్త):** బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఆర్థిక ఇబ్బందులతో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి హైదరాబాద్‌లో శిక్షణ పొందుతున్న బీర్కూర్ మండలం చించోలి గ్రామానికి చెందిన బ్రమ్మయ్య అనే యువకుడికి లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. బ్రమ్మయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బీర్కూర్ లయన్స్ క్లబ్ సభ్యులు, ఆయన తండ్రి బస్వాలింగంకి రూ. 2,500 నగదు సహాయాన్ని అందజేశారు. నిరుపేద యువత ఉద్యోగ సాధనలో వెనుకబడకుండా ముందుకు సాగాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు లయన్స్ క్లబ్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలె రమేష్, సెక్రటరీ జెట్టి రవీందర్, ట్రెజరర్ మేకల గాలయ్య, జోన్ చైర్మన్ కొట్టూరి సంతోష్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ లయన్స్ సభ్యులు మేకల విఠల్, కిషోర్ దాస్, ఎం.ఏ. రషీద్, వీరయ్య సెట్, కార్తీక్ పటేల్, సాయి కృష్ణా తదితరులు ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. చించోలి గ్రామ ప్రజలు లయన్స్ క్లబ్ సభ్యుల సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలే: సీపీ సాయి చైతన్య




**నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్లపైకి వస్తున్న వారిపై నిజామాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా గత వారం రోజులుగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో వందకు పైగా కేసులు నమోదయ్యాయి. ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లతో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 99 మందిపై కేసులు నమోదు చేసి, వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచినట్లు పోలీస్ కమిషనర్ పి. సాయిచైతన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని విచారించిన కోర్టు మొత్తం రూ. 5.80 లక్షల జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు. కేవలం జరిమానాలతోనే సరిపెట్టకుండా, నిబంధనలను తీవ్రంగా అతిక్రమించిన ముగ్గురికి వారం రోజుల పాటు జైలు శిక్ష కూడా పడిందని సీపీ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడిపి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టొద్దని సూచించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని, తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.

# వైద్య శిబిరానికి విశేష స్పందన



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలోని 16వ వార్డు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. యువ నాయకుడు బక్కోల శివ ఆధ్వర్యంలో, సన్ రైజ్ సూపర్ స్పెషాలిటీ, లేజర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆసుపత్రి ఇన్‌ఛార్జి శ్రీనివాస్, డాక్టర్ వసీం నేతృత్వంలోని వైద్య బృందం రోగులకు వైద్య సేవలు అందించారు. హరిజనవాడ, బసవతారక నగర్ కాలనీలకు చెందిన సుమారు 200 మందికి పైగా ప్రజలు ఈ శిబిరానికి తరలివచ్చారు. వీరికి బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలతో పాటు కంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అనంతరం బాధితులకు ఉచితంగా మందులు పంపిణీ చేసి, మెరుగైన చికిత్స కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు వివరించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బబ్లు, రియాజ్, సిద్ధు, అజీమ్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** బోధన్ పట్టణం చెక్కి క్యాంప్ శివారులో శనివారం తృటిలో పెను ప్రమాదం తప్పింది. అదృష్టవశాత్తూ కారులోని ఎయిర్ బ్యాగులు సకాలంలో తెరుచుకోవడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెంటాఖుర్దు గ్రామం నుంచి ఒక కారు బోధన్ పట్టణానికి వస్తోంది. చెక్కి క్యాంప్ శివారులోకి రాగానే ఎదురుగా ఒక ఆటో అతివేగంగా రావడంతో, దానిని తప్పించబోయి కారు అదుపుతప్పింది. రోడ్డు కిందకు దూసుకెళ్లిన కారు అక్కడే ఉన్న ఒక విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం దెబ్బతిన్నది. ప్రమాదం జరిగిన వెంటనే కారులోని ఎయిర్ బ్యాగులు తెరుచుకోవడంతో పెను ప్రమాదం తప్పిందని, ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

# భక్తుల ఇంటికే సమ్మక్క- సారాలమ్మ ప్రసాదం

**-టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్ సేవావిభాగం.**




**బజార్ హత్నూర్, జనవరి, 17(డిడి9వార్త న్యూస్):-** ఆసియా ఖండం లోనే అతి పెద్ద (మహా జాతర )గిరిజనుల ఆరాధ్య దైవం ఐన సమ్మక్క-సారాలమ్మ జాతర మన తెలంగాణ రాష్టంలోని ములుగు జిల్లా మేడారం జాతర. ఈ జాతరలో ప్రధానంగా బెల్లం ను బంగారంగా పిలుస్తారు. భక్తులు మొక్కులను బెల్లంతో సరితూగెటట్లు త్రాసులతో జొకి మొక్కులు చెల్లించుకొంటారు. జనవరి 15 వ తేదీ నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు అంగరంగ వైభవోపేతంగా జరిగే ఈ జాతరకు టీజీఎస్ ఆర్టీసీ సేవలుఘనసీయంగా చేస్తుంది. ఈ జాతరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకొని సకల సౌకర్యాలు చేస్తుంది. అందులో భాగంగా టీ జి ఎస్ ఆర్టీసీ ప్రయానీకుల సౌకర్యం కోసం బస్సులను రాష్ట్రం నలుదిక్కుల నుంచి నడపటమే కాకుండా సమ్మక్కసారాలమ్మల ప్రసాదం కూడా భక్తుల ఇళ్ల వరకు చేరవేసే బాధ్యత కూడా చేపట్టింది. వచ్చేనెల 5 వ తేదీ వరకువెబ్సైటు ద్వారా బుక్ చేసుకోవచ్చు. ఇలా బుక్ చేసుకొన్నఅమ్మ వార్ల ప్రసాదం ఆర్టీసీ భక్తులకు అందింస్తుంది. ప్రసాదం పొందే 9154298548చరవాణి లో సంప్రదించి పూర్తి వివరాలు పొందవచ్చు.

# తాడ్వాయిలో క్రికెట్ విజేతలకు రవాణా శాఖ అభినందనలు

## - రహదారి భద్రతపై యువతకు అవగాహన



**కామారెడ్డి, జనవరి 17(డిడి9 వార్త):** తాడ్వాయి మండలంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన యువతను రవాణా శాఖ అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా యువతలో రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహాయక మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ కె. మధుకర్ మాట్లాడుతూ, యువత రహదారి భద్రతకు మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయాలు ఏర్పడతాయని హెచ్చరించారు. రహదారి నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని యువతకు వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయక మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్లు శ్రవణ్, కృష్ణ తేజ పాల్గొన్నారు.

# బజార్ హత్నూర్ చెరువులో ఆసియా వాటర్ బర్డ్ సెన్సస్





**ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్, జనవరి 17(డిడి9వార్త న్యూస్):-** ఆసియావాటర్ బర్డ్ సెన్సస్ (ఏడబ్ల్యూసి)లో భాగంగా అటవీ శాఖ డబ్ల్యూడబ్ల్యూఎఫ్ శాఖల సమన్వయంతో వార్షిక జలచర పక్షుల గణనను చేపట్టారు. ఇందులోభాగంగా శనివారం రోజు బజార్ హత్నూర్ మండలంలోనిదేగామ-బజార్ హత్నూర్ చెరువులో బర్డ్ వాచింగ్ చేశారు. ఈచెరువులోకి హిమాలయ పర్వత ప్రాంతం నుంచి వచ్చిన బార్ హెడేడ్ గూస్, ఇంగ్లాండ్ కు చెందిన పిన్ టైల్, బార్ హేడెడ్ గూస్లతో వివిధ ప్రాంతాలకు చెందిన పక్షులు ఇక్కడకు వలస వచ్చాయన్నారు. ఇక్కడ సుమారుగా 80రకాల పక్షులు ఉన్నట్లు గుర్తించారు. ఈ నాటి కార్యక్రమంలో ఎఫ్ డి ఓ ఇచ్చోడఅధికారిణి, ఎఫ్ ఆర్ ఓ ఇచ్చోడ, బజార్హత్నూర్ అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలే రాష్ట్ర ఆర్థిక శక్తి: పోచారం శ్రీనివాసరెడ్డి

**- బాన్సువాడలో స్వయం ఉపాధి సదస్సు**

**- మహిళలకు ఫుడ్ ప్రాసెసింగ్ యంత్రాలపై శిక్షణ**







**బాన్సువాడ, జనవరి 17 (డిడి9 వార్త):** రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బాన్సువాడ పట్టణంలోని పాత వీక్లీ మార్కెట్ (ఇంటిగ్రేటెడ్ మార్కెట్) భవనంలో బాన్సువాడ పట్టణ డ్వాక్రా, మెప్మా మహిళలకు నిర్వహించిన స్వయం ఉపాధిపై అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత ద్వారానే కుటుంబాల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా మహిళలకు నెలవారీ స్థిర ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. మహిళల స్వయం ఉపాధి దిశగా హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు పరిశ్రమ సహకారంతో ఫుడ్ ప్రాసెసింగ్ యంత్రాలను తీసుకువచ్చి, వాటి పని విధానంపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. మహిళలు ఆహార పదార్థాల తయారీ, కాస్మెటిక్స్, వస్త్రాలు, చేతివృత్తులు, వ్యవసాయ ఉత్పత్తుల ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మహిళలకు అందుబాటులో ఉన్న రుణాలు, శిక్షణా అవకాశాలపై వివరించారు. ఇప్పటికే ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతలను డ్వాక్రా సంఘాలు విజయవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ విశ్వాసాన్ని నిలబెడుతున్నాయని వక్తలు పేర్కొన్నారు. ఈ సదస్సులో బాన్సువాడ పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, డ్వాక్రా, మెప్మా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చెస్ విజేత శివకుమార్‌కు నగదు ప్రోత్సాహకం అందజేత



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** చదరంగం క్రీడలో ఎడపల్లి మండలం జానకంపేట గ్రామానికి చెందిన విద్యార్థి ఎంబా శివకుమార్ రాష్ట్రస్థాయిలో మెరిశాడు. అండర్-14 విభాగంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో శివకుమార్ అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం ఆధ్వర్యంలో శివకుమార్‌ను ఘనంగా సత్కరించారు. గ్రామ సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్ విద్యార్థిని శాలువాతో సత్కరించి, రూ. 2500 నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో శివకుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాధాకిషన్ గౌడ్, ఉపసర్పంచ్ నీలం కృష్ణ, పంచాయతీ కార్యదర్శి రేపల్లి సందీప్, వార్డు సభ్యులు ఆకారం సాయిలు, అర్సపల్లి క్రాంతి, ఎల్మల మురళి, కోడెల లక్ష్మి, చిక్కెల జయంతి, గ్రామ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే మదన్ మోహన్ కీలక భేటీ

**- రిజర్వాయర్లు, వంతెనలు, పాఠశాలలు, స్టేడియంలకు నిధులు కోరిన ఎమ్మెల్యే**



**ఎల్లారెడ్డి, జనవరి 17(డిడి9 వార్త):** ఎల్లారెడ్డి శాసనసభ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా శాసనసభ్యులు మదన్ మోహన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి వినతిపత్రాలు సమర్పించారు.కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీ కింద నాలుగు రిజర్వాయర్ల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి కోసం బాలురు, బాలికల మరుగుదొడ్లు, అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు, వంటశాల షెడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.వరదల సమయంలో తీవ్రంగా నష్టపోతున్న కేకేవై రోడ్డుపై హై లెవల్ బ్రిడ్జీల నిర్మాణానికి, అలాగే గాంధారి, తాడ్వాయి మినీ స్టేడియంల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ప్రజలు, రైతుల తరపున శాసనసభ్యులు మదన్ మోహన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.పోచారం ప్రాజెక్ట్, నాగన్న మెట్ల భవి పర్యాటక ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు,నాగిరెడ్డిపేట మండలం మల్తుమెద గ్రామంలో రూ.15 కోట్ల వ్యయంతో 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్య గోదాం నిర్మాణానికి,నిజాంసాగర్ బ్యాక్ వాటర్స్ ఫోర్‌షోర్ అడవుల క్లియరెన్స్‌కు రూ.2 కోట్ల నిధులు,నాగిరెడ్డిపేట తండూర్‌లోని త్రిలింగ రామేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణకు రూ.77 లక్షల నిధులు మంజూరు చేసినందుకు సీఎం గారికి ధన్యవాదాలు తెలిపారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అన్ని వినతిపత్రాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, అవసరమైన నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

# క్రీడలతోనే సమగ్ర వికాసం : ఏసీపీ శ్రీనివాస్




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే సమగ్ర వికాసం సాధ్యమవుతుందని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. సీఎం కప్ క్రీడల నిర్వహణలో భాగంగా శనివారం పట్టణంలో కాగడాల ర్యాలీని ఆయన ప్రారంభించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక క్రీడను అలవాటు చేసుకోవాలని, గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభను చాటి జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం తగిన కృషి చేస్తోందని, దీనిని యువత అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ వెంకటనారాయణ, ఎంపీడీవో శంకర్ నాయక్, క్రీడాకారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ మున్సిపల్ పోరుకు రిజర్వేషన్ల 'సిగ్నల్'




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే బోధన్ పట్టణంలో రాజకీయ వేడి మొదలైంది. సర్వత్రా ఉత్కంఠ రేపిన వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియ ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది. రానున్న మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని వార్డుల వారీగా కేటాయింపుల తుది జాబితాను జిల్లా కలెక్టర్ అధికారికంగా వెల్లడించారు. మొత్తం 38 వార్డులకు గాను సామాజిక వర్గాల వారీగా సమీకరణాలను ఖరారు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రిజర్వేషన్ల తుది జాబితా ప్రకారం వివిధ వర్గాలకు కేటాయించిన వార్డులు ఎస్టీ జనరల్ కేటగిరీ కింద ఒక వార్డును ఖరారు చేశారు. ఎస్సీ ఈ వర్గానికి మొత్తం 3 వార్డులు దక్కాయి. ఇందులో రెండు జనరల్ కాగా, ఒకటి ఎస్సీ మహిళకు కేటాయించారు. బీసీ అత్యధికంగా బీసీ వర్గాలకు 15 వార్డులు లభించాయి. ఇందులో 8 జనరల్, 7 మహిళా కేటగిరీకి రిజర్వ్ అయ్యాయి. జనరల్ అన్‌రిజర్వ్‌డ్ కోటాలో 19 వార్డులు ఉండగా, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ 11 వార్డులను మహిళలకే కేటాయించారు. మిగిలిన 8 వార్డులు జనరల్ అభ్యర్థులకు అందుబాటులో ఉంటాయి. కార్యాలయాల్లో జాబితా నుంచే ప్రచార వ్యూహాలకు పదును పెడుతున్నారు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్లు పెరగడంతో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారనున్నాయి. ప్రదర్శనరిజర్వేషన్ల కేటాయింపుపై ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకునేలా మున్సిపల్ కార్యాలయంతో పాటు ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ జాబితాను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. వార్డుల విభజన, కేటాయింపులపై పూర్తి పారదర్శకత పాటించినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల బరిలో అభ్యర్థుల వేటరిజర్వేషన్లు ఖరారు కావడంతో ఇన్నాళ్లు సందిగ్ధంలో ఉన్న ఆశావహులు ఇప్పుడు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. తమ వార్డు ఎవరికి కేటాయించారో తెలుసుకున్న నాయకులు, ఇప్పటి

# నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం : ఎస్సై మచ్చేందర్ రెడ్డి




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** రోడ్డు నిబంధనలపై అవగాహన కలిగి ఉండటం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గల షాలిమార్ పౌల్ట్రీ పరిశ్రమ ఆవరణలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బోధన్ రూరల్ సీఐ విజయ బాబు, ఎస్ఐ లు మాట్లాడుతూ.. వాహనదారులు ప్రయాణ సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్ వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం బాధ్యతగా గుర్తించాలని కోరారు. పౌల్ట్రీ పరిశ్రమకు వచ్చే వాహనాల డ్రైవర్లు, కార్మికులు భద్రతా ప్రమాణాలను పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది లింగయ్య, రియాజ్, యువకులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద రైతుల నిరసన



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** సోయాబీన్ పంటను విక్రయించి నెలలు గడుస్తున్నా తమకు రావాల్సిన బకాయిలు చెల్లించడం లేదని బోధన్ మండలం సిద్ధాపూర్ గ్రామానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న రైతులు, అక్కడ ఏఓని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... కల్దుర్కి సొసైటీలో నెలల క్రితమే సోయాబీన్ పంటను విక్రయించామని, అయినా నేటికీ నగదు జమ కాలేదని రైతులు తెలిపారు. బకాయిల గురించి సొసైటీ లేదా అధికారులను అడిగితే పొంతన లేని సమాధానాలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. డబ్బులు రాకపోవడంతో తదుపరి సాగు పనులకు, పెట్టుబడులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి తాము విక్రయించిన పంటకు సంబంధించిన నగదును వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

# పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రమోద్ కుమార్ స్మారక ఫుట్‌బాల్ టోర్నీ



**నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** నిజామాబాద్ పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ (పి.సి 1924) జ్ఞాపకార్థం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో జిల్లా స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది అక్టోబర్ 17న మరణించిన ప్రమోద్ కుమార్ స్మారకార్థం, యువతను క్రీడల వైపు ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ పోటీలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నగరంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ మైదానంలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సహకారంతో రెండు రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. శనివారం ఉదయం పోలీస్ కమిషనర్ ఈ టోర్నీని ప్రారంభించనున్నారు. ఈ టోర్నమెంట్‌లో పురుషుల విభాగంలో 6 జట్లు, మహిళల విభాగంలో 6 జట్లు పాల్గొంటాయని, క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు ఇది మంచి వేదిక అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు, పోలీస్ అధికారులు, క్రీడాకారులు పాల్గొంటారని వివరించారు.

# అనసూయక్క సేవలు చిరస్మరణీయం



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో మాజీ జిల్లా పార్టీ కార్యదర్శి యాదగిరి సహచరి అనసూయక్కకు శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఎడపల్లిలోని సంఘం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుమ్మల గంగాధర్ మాట్లాడుతూ.. జిల్లాలో రైతు మరియు భూ పోరాటాల్లో అనసూయక్క పాత్ర మరువలేనిదని కొనియాడారు. యాదగిరి అన్న అండగా ఉంటూ, జిల్లాలో ఉద్యమాలను నిర్మించడంలో ఆమె వెన్నుదట్టి ప్రోత్సహించారని గుర్తుచేశారు. ముఖ్యంగా భూ పోరాటాలు, నిజాంసాగర్ నీటి విడుదల కోసం జరిగిన ఉద్యమాల్లో ఆమె కృషి ఎంతో ఉందని తెలిపారు. ప్రజల కోసం, ఉద్యమం కోసం పనిచేసిన వారు ప్రజల గుండెల్లో సజీవంగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కాషా రవి, రైతు సంఘం నాయకులు రెంజల్ చిన్న పోశెట్టి, లక్ష్మయ్య, గంగమ్మ, సుల్తాన్, సాయిలు, పి. పోశెట్టి మరియు ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏఆర్‌పి క్యాంప్ లో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** ఎడపల్లి మండలం ఏఆర్‌పి క్యాంప్ ఎస్సీ కాలనీ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు మోక్షం లభించి ది. కాలనీలోని 9వ వార్డులో నూతనంగా మంజూరైన డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం గ్రామ సర్పంచ్ పురమల్ల వినోద్ కుమార్, ఉప సర్పంచ్ షేక్ బాబా కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ఎస్సీ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక మురుగునీటి సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తామని, నిధులను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి వార్డులో మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ పనుల వేగవంతం : సబ్ కలెక్టర్ వికాస్ మహతో



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** బోధన్ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు సబ్ కలెక్టర్ వికాస్ మహతో తెలిపారు. శనివారం ఆయన ఆసుపత్రిని సందర్శించి, డయాలసిస్ సెంటర్‌ను ఒకటో అంతస్తు నుండి ఆర్ఎంఓ క్వార్టర్స్‌కు తరలిస్తున్న పనులను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, నిరంతర వైద్య సేవలు అందేలా చూడటమే తమ లక్ష్యమన్నారు. పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా డయాలసిస్ కోసం వచ్చే రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్, ఆర్ఎంఓ రహీమ్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సాలూర లో ఉత్సాహంగా సీఎం క్రీడా జ్యోతి ర్యాలీ




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** సాలూర మండల కేంద్రంలో శనివారం సీఎం కప్ క్రీడల సందడి నెలకొంది. మండల ప్రజాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా జ్యోతితో గ్రామీణ క్రీడాకారుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ గ్రామంలోని గాంధీ విగ్రహం వరకు సాగి, తిరిగి మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని చేతబూని అధికారులు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ క్రీడల ప్రాముఖ్యతను చాటారు. మండల అభివృద్ధి అధికారి హెచ్. శ్రీనివాస్, తహసిల్దార్ శశిభూషణ్ మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ నిర్వహిస్తోందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణకు మార్గాలని పేర్కొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, జంపింగ్, యోగా విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామ స్థాయిలో ఈ నెల 17 నుండి 22 వరకు, మండల స్థాయి ఈ నెల 28 నుండి 31 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజీ మంజూష, గ్రామ సర్పంచ్ సోక్కం లావణ్య, ఉప సర్పంచ్ బియ్యాన్ సురేష్, హుంసా సర్పంచ్ శివ కుమార్, గ్రామా పెద్దలు, పంచాయతీ , అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ డైరీని ఆవిష్కరించిన తహసీల్దార్ శశిభూషణ్




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** సాలూర మండల పీఆర్‌టీయూ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర ఉపాధ్యాయ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం మండల తహసీల్దార్ శశిభూషణ్ చేతుల మీదుగా శనివారం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు విద్యా విషయక సమాచారం, సెలవుల వివరాలు ప్రభుత్వ నిబంధనల గురించి అవగాహన కల్పించడంలో ఇటువంటి డైరీలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధికి, సమాచార మార్పిడికి పీఆర్‌టీయూ చేస్తున్న కృషిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బైకుకు అడ్డొచ్చిన కుక్క: ఇద్దరికి తీవ్ర గాయాలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** ఎడపల్లి మండల పరిధిలోని మంగల్ పాడ్ ఎక్స్ రోడ్డు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బోధన్ పట్టణానికి చెందిన రణధీర్, మమత తమ వ్యక్తిగత ఉద్యోగ పనుల నిమిత్తం బైక్‌పై నిజామాబాద్‌కు బయలుదేరారు. మంగల్ పాడ్ ఎక్స్ రోడ్డు సమీపంలోకి రాగానే ఒక్కసారిగా కుక్క అడ్డురావడంతో బైక్ నియంత్రణ కోల్పోయి కిందపడిపోయింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎడపల్లి 108 సిబ్బంది లక్ష్మణ్, సతీశ్ తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వారిని మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

## చౌట్‌పల్లిలో క్రీడా జ్యోతిని వెలిగించిన ఎంఈవో ఆంధ్రయ్య



**నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సీఎం కప్ పోటీలు జిల్లాలో సందడి మొదలుపెట్టాయి. కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి గ్రామంలో శనివారం క్రీడా జ్యోతి ర్యాలీని ఉత్సాహంగా నిర్వహించారు. సర్పంచ్ మహబూబ్‌తో కలిసి మండల విద్యాధికారి ఆంధ్రయ్య జ్యోతిని ప్రజ్వలనం చేసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహబూబ్ మాట్లాడుతూ.. గతేడాది తరహాలోనే ఈసారి కూడా సీఎం కప్ పోటీలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని క్రీడాకారులు తమ ప్రతిభను చాటి రాష్ట్రస్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, జంపింగ్, యోగా వంటి క్రీడల్లో పోటీలు ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి, 28 నుంచి 31 వరకు మండల స్థాయి పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీయూపీఎస్ (బాలికల) పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెల్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఉప సర్పంచ్ సట్టా విశాల్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కొప్పెల ప్రవీణ్, ఉపాధ్యక్షుడు రవీందర్, క్యాషియర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్మూర్ మున్సిపాలిటీపై ఎగిరేది కాషాయ జెండాయే : ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ధీమా



**నిజామాబాద్ జిల్లా జనవరి 17(డీడీ9 వార్త) :**
మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా సాధించిన ఘన విజయం ఆర్మూర్ నియోజకవర్గ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ గెలుపు స్ఫూర్తితో రాబోయే ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేస్తామని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు, మాజీ మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్‌కు కార్యకర్తలు మిఠాయిలు తినిపించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నాయకత్వంలో మహారాష్ట్ర ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని కొనియాడారు. అదే ఒరవడిని ఆర్మూర్‌లోనూ కొనసాగిస్తామని, మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుని ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పోల్కం వేణు, ఖాందేశ్ ప్రశాంత్, సాయి, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ప్రకాష్



తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా సాలూర మండలం మందర్నకు చెందిన వాగ్మారే ప్రకాష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డ యాదయ్య మాదిగ శనివారం ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించారు. ప్రకాష్ గత కొంతకాలంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న నేపథ్యంలో ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. మాదిగల హక్కుల రక్షణకు, సంఘం బలోపేతానికి ఆయన నిరంతరం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య మాదిగకు, జిల్లా నాయకులకు ప్రకాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## లక్కీ డ్రాల పేరుతో సోషల్ మీడియాలో మోసాలు




**హైదరాబాద్, జనవరి17:** సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామంటూ ఆకర్షణీయ ప్రకటనలతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు సీపీ సజ్జనార్. ఫేక్ లక్కీ డ్రాలు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా లక్కీ డ్రాల పేరుతో భారీగా మోసాలు జరుగుతున్నాయని గుర్తించామని అన్నారు. 'కేవలం రూ.99తో కారు గెలుచుకోండి. లక్కీ డ్రాలో బైక్, ప్లాట్, ఖరీదైన బహుమతులు' అంటూ ప్రచారం చేస్తూ ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ స్కామ్‌లలో ముఖ్యంగా యువత, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. కొత్త మోసాలు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో కొంతమంది ఇన్‌ఫ్లూయెన్సర్లు కొత్త వేషాల్లో లక్కీ డ్రా స్కామ్‌లకు తెరలేపారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల మాదిరిగానే వీటి ద్వారా కూడా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, చివరికి ఎలాంటి బహుమతులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో సీపీ సజ్జనార్ కఠినంగా స్పందించారు. సెలబ్రిటీలు, సోషల్ మీడియా స్టార్లయినా సరే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. చట్టపరమైన చర్యలు తప్పవు. లక్కీ డ్రాల పేరుతో మోసాలకు పాల్పడే వారిపై ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్(బ్యానింగ్) యాక్ట్ -- 1978 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అవసరమైతే ఐటీ యాక్ట్, చీటింగ్ కేసులు, క్రిమినల్ చట్టం కింద సెక్షన్లు విధించే అవకాశం ఉందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజలకు సూచనలు. ప్రజలు లక్కీ డ్రాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయ ప్రకటనలను నమ్మకండని.. ముందుగా డబ్బులు అడిగే లక్కీ డ్రాలు మోసమేనని, కార్లు, బైకులు, ప్లాట్లు ఇస్తామంటూ చేసే ఆఫర్లను నిర్ధారించుకోకుండా నమ్మొద్దని సూచించారు. అనుమానాస్పద ఖాతాలు, పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. లక్కీ డ్రా స్కామ్‌లకు గురైన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సైబర్ క్రైమ్ విభాగంలో అధికారిక హెల్ప్‌లైన్స్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

## నల్లగొండను స్మార్ట్ సిటీ చేయడమే లక్ష్యం



**నల్లగొండ :** నల్లగొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్లగొండ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అన్నేశ్వర గుట్ట వద్ద అమృత్-2 పథకం కింద రూ.1.45 కోట్ల వ్యయంతో నిర్మించిన 1,100 కిలో లీటర్ల తాగునీటి ట్యాంకును ప్రారంభించారు. మూడు కోట్ల 14 లక్షల 60 వేల వ్యయంతో వల్లభరావు చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. లెప్రసీ కాలనీలో రూ.3 కోట్లతో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. లతీఫ్ సాబ్ గుట్ట సమీపంలో రూ.50 లక్షలతో టి ఏ టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో నిర్మించిన ఎస్ ఈ-2 యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. రూ.68.83 లక్షల వ్యయంతో సుందరీకరించనున్న మోతికుంట పనులకు శంకుస్థాపన చేశారు. నూతనంగా ప్రారంభించిన ఎస్ఈ కార్యాలయం వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ.. సమస్యలు లేని పట్టణంగా నల్లగొండను తీర్చిదిద్దుతానన్నారు. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో నల్లగొండ మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేస్తూ బిల్లు పాస్ చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మేలో జరగనున్న మేయర్ ఎన్నికల్లో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కు తొలి మేయర్ రానున్నారని ఆయన వెల్లడించారు. నల్లగొండ పట్టణంలో రూ.272 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నీటి సరఫరా పథకాలను చేపట్టడం జరిగిందని, రూ.53 కోట్లతో టి యుఎఫ్ ఐడిసి ద్వారా రోడ్లు, మురికి కాలువల నిర్మాణం పనులు జరుగు తున్నాయని, మరో రూ.109 కోట్లతో సి సి రోడ్లు, రూ.9 కోట్లతో పట్టణం నలువైపులా సబ్ స్టేషన్లను చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా శనివారం రెండు సబ్ స్టేషన్లు ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే రూ.900 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు చేపట్టనున్నామని, మార్చిలోపు లతీఫ్ సాబ్ గుట్ట పనులను పూర్తి చేస్తామని, బ్రహ్మంగారి గుట్ట వద్ద అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, ఎవరు ఊహించని రీతిలో నిధులను తీసుకువచ్చి నల్లఅబశ్రీశ్రీగొండఅబశ్రీశ్రీను అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్‌లో నల్లగొండను స్మార్ట్ సిటీగా చేయాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.27 కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులు సైతం పూర్తి చేయడం జరిగిందన్నారు. రూ.60 వేల కోట్లతో రాష్ట్ర రహదారుల అభివృద్ధిరాష్ట్రంలో రహదారుల అభివృద్ధిలో భాగంగా రూ.60 వేల కోట్లతో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, రూ.20 వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల ప్రణాళిక నడుస్తున్నదని, మన్ననూరు- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ వంటి వాటిని చేపట్టడం జరిగిందని మంత్రి వెల్లడించారు. లెప్రసి కాలనీ వద్ద ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి కాంపౌండ్ వాల్ మంజూరు చేశారు. మోతికుంట అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి భవనానికి కలర్లు, ఫ్యాన్, బొమ్మలు మంజూరు చేశారు. ఈ కార్యమాల్లో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, స్థానిక సంస్థల అదనపు ఇన్‌చార్జి కలెక్టర్, ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, ట్రాన్స్ కో చీఫ్ ఇంజినీర్ బాలస్వామి, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ప్రజారోగ్య పర్యవేక్షక ఇంజినీర్ వెంకటేశ్వర్లు, ట్రాన్స్ కో ఎస్ఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేశ్, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## త్వరలో మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిందే



**హైదరాబాద్, జనవరి 17:** రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు( పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు 5 వేల సర్పంచ్ స్థానాలకు పోటీ చేశామని.. గతంలో కంటే బీజేపీ సర్పంచ్‌ల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతమైందని.. ఇందుకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు. బీఆర్ఎస్ ముక్కలవడం ఖాయం. బీఆర్ఎస్ పార్టీ త్వరలో ముక్కలవుతుందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ బీజేపీ చీఫ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లడం, సభలు నిర్వహించడం తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం కమిషన్‌గా మారిపోయిందని, పారిశ్రామికవేత్తలను బెదిరిస్తుందని ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పెద్దఎత్తున నిధులు అందిస్తోందని.. వాటితోనే అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాజెక్టులకు, విద్యాలయాలకు భూమి కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. అబద్ధాలు ప్రచారం. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏమీ చేయలేదని రాంచందర్ రావు విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేంద్ర నిధులతోనే చేయవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర పథకాలపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని.. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల త్రివేంద్రం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేశామని.. కేరళలో కార్యకర్తలపై దాడులు జరిగినా పట్టువదలకుండా పనిచేశామని, ముంబై కార్పొరేషన్‌లోనూ గెలిచామని గుర్తుచేశారు. బీఎంసీ ఎన్నికల్లో 29 మున్సిపాలిటీల్లో 25 స్థానాల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు.

## ఆదివాసీలపై పోలంపల్లి సర్పంచ్ అరాచకం



**కారేపల్లి, జనవరి 17 :** ఖమ్మం జిల్లా సింగరేణి (కారేపల్లి) మండలం పోలంపల్లి గ్రామ పంచాయతీలో ఇటీవల కాంగ్రెస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్ దారావత్ హేమలత, ఆమె భర్త, మిషన్ భగీరథ ఏఈ ధరావత్ బాలాజీతోపాటు మరికొంత మంది కలిసి ఆదివాసి గిరిజనులపై అరాచకాలకు పాల్పడుతున్నారని పోలంపల్లి నాగయ్య గుంపునకు చెందిన ఆదివాసి గిరిజనులు శనివారం కారేపల్లి పోలీసులను ఆశ్రయించారు. అనంతరం స్థానిక కొమరం భీమ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసి పోరాట హక్కుల సమితి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ రాంప్రసాద్, తుడుం దెబ్బ జిల్లా నాయకుడు పూనెం శివరాములు మాట్లాడారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలంపల్లి గ్రామ పంచాయతీలో ఆదివాసి గిరిజన బిడ్డ పూనెం హిమబిందు స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోవడం జరిగిందన్నారు. అయితే ఆదివాసి కోయ కుటుంబానికి చెందిన హిమబిందు ఎన్నికల్లో పోటీ చేయడాన్ని జీర్ణించుకోలేక గెలుపొందిన బంజారా కులానికి చెందిన సర్పంచ్ హేమలత, అతని భర్త బాలాజీతో పాటు ఇంకొంత మంది కలిసి కోయ కులస్తుల మధ్య గొడవలు సృష్టిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇంకోసారి కోయ కులస్తులు ఎన్నికల్లో పోటీ చేస్తే చంపుతామని పరోక్షంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే అండదండలతో అమాయక ఆదివాసీ గిరిజనులను అక్రమ కేసుల్లో ఇరికిస్తు న్నారన్నారు. వారి అరాచకాలకు పోలీసులు సైతం సహకరిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు కనీసం విచారణ చేపట్టకుండానే కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఆదివాసీ గిరిజనులపై కాంగ్రెస్ సర్పంచ్, ఆమె భర్త, అనుచరులు చేస్తున్న అరాచకాలను అరికట్టి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం కానునట్టు వెల్లడించారు. ఈ విషయమై ఆదివాసి జిల్లా రాష్ట్ర సంఘం నాయ కులతో కూడా చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెండెకట్ల యాకయ్య దొర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ జేఏసీ చైర్మన్ తాటి రామారావు, మండలం తుడుం దెబ్బ అధ్యక్షుడు వట్టం నాగేశ్వరరావు, ఆదివాసి జేఏసీ జిల్లా జనరల్ సెక్రటరీ ఈసాల రాంబాబు, జిల్లా నాయకులు ఎట్టి సత్యనారాయణ, జబ్బ శివరాం, కోరస సంజీవ్ పాల్గొన్నారు.

## అస్తిత్వం కోసం పోరాడుతుంటే అక్రమ అరెస్టులు అన్యాయం



**సికింద్రాబాద్ :** మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం శనివారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి శాంతి ర్యాలీకి మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఉదయం నుండే పెద్ద సంఖ్యలో మోహరించి అక్రమ అరెస్టులు చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ యువనేత తలసాని సాయి కిరణ్ యాదవ్ నల్ల దుస్తులు ధరించి నల్ల బెలూన్లతో సికింద్రాబాద్ బచావ్ నినాదాలతో నిరసన తెలుపుతూ ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్దకు వెళుతుండగా పోలీసులు అరెస్ట్ చేసి గోషామహల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తామన్నా అక్రమంగా అరెస్టులు చేసి 144 సెక్షన్, కర్ఫ్యూ అమలులో ఉందా అన్నట్లు వేలాదిమంది పోలీసులు వచ్చి ర్యాలీని అడ్డుకోవడాన్నితీవ్రంగా ఖండించారు. జంట నగరాలు అంటేనే హైదరాబాద్, సికింద్రాబాద్‌లు అని గుర్తింపు ఉందని, అలాంటి సికింద్రాబాద్ చరిత్ర, అస్తిత్వం లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. తమ అస్తిత్వం కోసం పోరాడుతుంటే అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయం అన్నారు. ఈ నెల 5వ తేదీన ర్యాలీకి అనుమతి కోరితే ఉద్దేశ పూర్వకంగా శుక్రవారం రాత్రి అనుమతిని రిజెక్ట్ చేశారని చెప్పారు. ర్యాలీకి అనుమతి లేకుంటే ర్యాలీకి ముందురోజు పోలీసు అధికారులు తాము చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు కదా అని ప్రశ్నించారు. అరెస్టులతో తమ ఉద్యమం ఆగదని చెప్పారు. ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారని, రెట్టింపు ఉత్సాహంతో ఫిబ్రవరి మొదటి వారంలో పెద్ద ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.